విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 09, జూలై 2023

జగన్ మామయ్య నీకెందుకు అంత భయం..?

విశాలాంధ్ర - కణేకల్లు : ప్రజాస్వామ్య పద్ధతిలో, భారత రాజ్యాంగం ద్వారా కల్పించబడినటువంటి యొక్క హక్కులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పూర్తిగా హరించబడుతున్నదని శనివారం నాడు అఖిల భారత విద్యార్థి సమైక్య కనేకల్ మండల కార్యదర్శి శాంతరాజ్, రాష్ట్ర ప్రభుత్వం పైన తీవ్రంగా మండిపడడం జరిగింది. శాంతరాజ్ మాట్లాడుతూ శనివారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు కళ్యాణదుర్గం పట్టణం కు వస్తున్నటువంటి సందర్భంగా, వలు విద్యారంగ సమస్యల పైన ఆయనకు వినతి పత్రం అందజేయడం అయినటువంటి కార్యక్రమాన్ని అఖిల భారత విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో చేపడుతున్నటువంటి కార్యక్రమంలో భాగంగా, కనేకల్ మండలం పోలీసులు శుక్రవారం నాడు రాత్రి ముందస్తుగా నోటీసులు ఇచ్చి, ఆయనను హౌస్ అరెస్ట్ చేయడం పట్ల ఆయన తీవ్రంగా రాష్ట్ర ప్రభుత్వం పైన ధ్వజమెత్తడం జరిగినది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్నటువంటి ఉద్యోగాలను భర్తీ చేయాలని, అంతేకాకుండా అన్ని రకాల పంటలకు కూడా ఇన్సూరెన్స్ భీమాను వర్తింపచేసి, సకాలంలో ఇన్పుట్ సబ్సిడీలు కూడా అందజేయాలనేటువంటి వలు సమస్యల పైన ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కార సాధన కొరకు శాంత రాజు గారు కళ్యాణదుర్గం బయలుదేరుతున్నటువంటి సందర్భంలో, తమకార్యకర్తలను ఎక్కడికక్కడ పోలీసులు ముందస్తుగా నోటీసులు ఇచ్చి అరెస్టు చేయడం పట్ల, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ఇచ్చినటువంటి ప్రాథమిక హక్కుల ఉల్లంఘన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్నదని, ఇటువంటి

విధానాలను రాష్ట్ర ప్రభుత్వం మానుకోవాలని అన్నారు. అంతేకాకుండా సమాజంలో ఉన్నటువంటి సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియచేస్తూ, సమస్యల పరిష్కార సాధన కోసం కష్టపడుతున్నటువంటి ఉద్యమ నాయకులకు పోలీసులు అండగా ఉండాల్సింది పోయి, వారిని ఎక్కడికక్కడ నోటీసులు ఇచ్చి అరెస్టు చేయడం సరి కాదని ఆయన అన్నారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా అరెస్ట్ అయినా ఉద్యమకారులను వెంటనే విడుదల చేయాలని, ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల యొక్క మనోభావాలను, రైతుల యొక్క బాధలను, విద్యార్థుల యొక్క కష్టాలను తెలుసుకొని సకాలంలో పరిష్కారంచూపే విధంగా ముందుకు వెళ్లాలని ఆయన ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేయడం జరిగినది.. లేనిపక్షంలో రాబోయే 2024సాధారణ ఎన్నికల్లో ఈప్రభుత్వానికి గట్టి బుద్ధి చెప్తామని హెచ్చరించారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

విశాలాంధ్ర-గుంతకల్లు : రైతుల సమస్యలపై ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమాల భాగంగా నష్టపోయిన ప్రతి రైతులకు బీమా ఉచితంగా విత్తనిలు మందులు వ్యసాయ పనిముట్లు విధ్యుత్ మీటర్లు బిగించటం వాటిపై కళ్యాణదుర్గానికి విచ్చేసేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి సీపీఐ నాయకులు వలుసమస్యలపై వినతి పత్రం ఇవ్వాలని కళ్యాణదుర్గానికి బయలుదేరిన గుతంకల్లు సీపీఐ నాయకులు ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు,బి.గోవిందు, సీపీఐ నియోజికవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి,సీపీఐ పట్టణ కార్యదర్శి గోపినాథ్,సీపీఐ మండల కార్యదర్శి రాము రాయల్,సీపీఐ పట్టణ

సహాయ కార్యదర్శి ఎస్ ఎండిగౌస్‌లను శనివారం వేకువ జామున అరెస్టు చేశారు. అనంతరం బి.గోవిందు మాట్లాడుతూ..పోరాటాలను పోలీసులు అడ్డుకుంటే ఈ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరని రైతుల డిమాండ్లను నెరవేర్చేంత వరకు ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-తాడిపత్రి : పట్టణంలోని శ్రీనివాసపురంలో ఉన్న శివ కృష్ణ సాయి వృద్ధాశ్రమంలో ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకుడు ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మొదటగా మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి సందర్భంగా ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత ముఖ్య మంత్రి రాజశేఖర్ రెడ్డి ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో నిలిచి పోయారని కొనియాడారు. ఆయన జ్ఞాపకాలు స్మృతి చేసుకుంటూ అవ్వ తాతలతో కలసి ఆనందం పాలుపంచుకోవాలని ఉద్దేశంతో వృద్ధాశ్రమంలో అన్నదానం ఏర్పాటు చేశామన్నారు. వరప్రసాద్, శివారెడ్డి, గూడూరు లక్ష్మీ రంగయ్య, బీసీ ఓబులేసు,గణేష్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, రవి,దస్తగిరి,మాబు వలి పాల్గొన్నారు.

అగాపెలో అన్న, వస్త్రదానం

విశాలాంధ్ర-యాడికి : మండలంలో కమలపాడు రోడ్ లో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో శనివారం అన్న, వస్త్రదానంచేసినట్లు ఆశ్రమం పొందరు బత్తులప్రసాద్ తెలిపారు.జూటూరు ఇస్మాయిల్, తన పెద్ద కుమారుడు యూనుస్,జన్మదిన శుభ సందర్భంగా ఆశ్రమంలో ఉన్న స్త్రీలకు చీరలు పంపిణీ చేశారు. అదేవిధంగా ఆశ్రమంలో ఉన్న వారందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు. యూనుస్ అమ్మ రసీదా, తమ్ముడు సోయబ్ అలీ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ నిర్వహించినందుకు జూటూరు ఇస్మాయిల్ కుటుంబ సభ్యులకు ఆశ్రమం పొందరు బత్తులప్రసాద్ ఆశ్రమంలో వారికి ఉన్నవారు కృతజ్ఞతలు తెలిపారు.

మరమ్మతులకు నోచుకోని బ్రిడ్జి

తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు
పట్టించుకోని ఉన్నతాధికారులు

విశాలాంధ్ర-బెలుగుప్ప : మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రామంలో ఉన్న హగరి బ్రిడ్జి గత వర్షానికి పూర్తిగా దెబ్బతిని పాడైపోయింది. ఐదు నెలలు నుంచి ఈ బ్రిడ్జి గుండా రాకపోకలు స్తంభించిపోయాయి. ప్రభుత్వ అధికారులు ఈ బ్రిడ్జిని పట్టించుకున్న పాపన్న పోలేదని వాహనదారులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. కళ్యాణదుర్గం మీదుగా బళ్ళారి కనేకల్ రాయదుర్గం తదితర దూర ప్రాంతాలకు ప్రయాణికులు వెళ్లాలంటే తీవ్ర ఆవేదనకు గురవుతున్నామన్నారు. ఐదు నెలల నుంచి పాడైపో యిన బ్రిడ్జిని తూచాప్రాయకంగా ఎమ్మెల్సీ శివరాంరెడ్డి శుక్రవారం సందర్శించి బ్రిడ్జి మరమ్మతులకు సంబంధించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. గ్రామస్తులు ముఖ్యమంత్రి పర్యటన ఉన్నందునే పాడైపోయిన బ్రిడ్జిని సందర్శించాలని గుసగుసలాడారు. అధికారులు అయినా మరమ్మతులు చేపడతారో లేదో వేచి చూడాలి మరి.

పోలీసులకు ఆహార కష్టాలు

విశాలాంధ్ర - బ్రహ్మసముద్రం : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పర్యటనలో దూర ప్రాంతాల నుంచి వచ్చినె పోలీసులకు అన్నం కష్టాలు ఎదురయ్యాయి. సీఎం పర్యటనలో భాగంగా శనివారం బందోబస్తుకు వచ్చిన సిబ్బంది శుక్రవారం ఉదయం కళ్యాణదుర్గంకు చేరుకున్నారు. కళ్యాణదుర్గం వచ్చినప్పటి నుంచి సిబ్బందికి ఉండడానికి షెల్టర్ లేక నాన్న ఉప్పలు పడ్డారు. వాటన్నింటినీ ఓర్చుకొని విధి నిర్వహణలో భాగంగా శనివారం ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఆయా పాయింట్ల లో ఉండగా సుమారు 11 గంటలైనా అల్పాహారం లాగా తీవ్ర ఆకలితో కొట్టుమిట్టాలాడారు. 12 గంటల సమయంలో వచ్చిన అల్పాహార కోసం పోలీసులు ఎగబడి సామాన్య ప్రజల కంటే అన్నం కోసం ప్రాకులాడుతున్న దృశ్యాన్ని చూసి ప్రజలు నివ్వారు పోయారు. ఉన్నతాధికారులైన లేదా స్థానిక ప్రజాప్రతినిధి పోలీసులను దృష్టిలో ఉంచుకొని రాబోవు రోజులోనైనా మంచిగా అన్నం పెట్టాలని ప్రజలే చర్చించుకుంటున్నారు.

కుటుంబానికి పదివేలు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-శింగనమల : మండల కేంద్రంలోని యస్.సి కాలనీలో తెదేపా కార్యకర్త నల్లయ్య ఆకస్మాత్తుగా మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 10వేలరూపాయలు ఆర్థిక సహాయం అందజేసి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు. ఆ కుటుంబ సభ్యులకి ధైర్యంగా ఉండాలని, మేమంతా ఏ ఆపద వచ్చినా మీ కుటుంబానికి అండగా ఉంటామని కుటుంబానికి భరోసా కల్పించారు. సి.వెంకటేష్, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ, కాయల సురేష్ యాదవ్, గ్రామకమీటి అధ్యక్షులు బండి వెంకటనారాయణ, మైనార్టీ సెల్ కార్యనిర్వహక కార్యదర్శి మహమ్మద్ గౌస్, ముంతావెంకటేష్, శివ,రాజురాము, పాల్గొన్నారు.

హామీలు మరచి రైతుల నోట్లో మట్టి కొడుతున్న సీఎం జగన్

- రైతుపోరు యాత్రతో సీపీఐ రైతు సంఘం నాయకుల ఆందోళన
- ముఖ్యమంత్రి సభాస్థలికి వెళ్లేందుకు ప్రయత్నించిన సీపీఐ శ్రేణులు
- సీపీఐ నాయకులను ఎక్కడికక్కడ అరెస్టు చేసిన పోలీసులు
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్.....జిల్లా కార్యదర్శి జాఫర్

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : తుంగభద్ర కాలువను ఆధునికరిస్తానని,హంద్రీనీవా కాలువను వెడల్పు చేసి దానికి అనుగుణంగా మరో సమాంతర కాలువ నిర్మాణం చేపట్టి హంద్రీనీవా నుండి జీడిపల్లి వరకు 10వేల క్యూసెక్కుల నీటిని పారిస్తానని నమ్మబలికిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేడు రైతుల నోట్లో మట్టి కొడుతున్నాడని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్ పేర్కొన్నారు.దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని రైతు దినోత్సవం సందర్భంగా కళ్యాణదుర్గం పంటల భీమా సొమ్మును రైతుల ఖాతాల్లోకి జమ చేసేందుకు అనంతపురం జిల్లా పరిధిలోని కళ్యాణదుర్గం వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్,జిల్లా కార్యదర్శి జాఫర్, సహాయ కార్యదర్శులు నారయణ స్వామి, మల్లికార్జున తోపాటు ఆపార్టీ రైతు సంఘం, అనుబంధ సంఘాల నాయకులు జిల్లా నీటి అవసరాలపై వివరించేందుకు తీవ్ర ప్రయత్నం చేశారు. కళ్యాణదుర్గం సభా స్థలానికి సీఎం కాన్వాయ్ చేరుకునే సమయంలో సీపీఐ శ్రేణులు టి సర్కిల్ వద్ద ముఖ్యమంత్రి జగన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.దీంతో పోలీసులు అడ్డుకుని సీపీఐ రైతు, ప్రజా సంఘాల నాయకులను అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. ఈ నేపథ్యంలో సీఎం జగన్ సభకు రెండు రోజుల ముందే సీపీఐ శ్రేణులు రైతుపోరు యాత్రకు జిల్లా వ్యాప్తంగా రైతులందరూ తరలి రావాలని పిలుపునివ్వడంతో జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది.దీంతో శుక్రవారం అర్ధరాత్రి నుండే పోలీసులు సీపీఐ నాయకుల ఇళ్లవద్దకు చేరుకొని ముందాస్తు అరెస్టులు, గృహ నిర్బంధాలు చేశారు. మరోవైపు ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్ నేతృత్వంలో పార్టీ శ్రేణులు, రైతు, ప్రజా సంఘాల నాయకులు కళ్యాణ దుర్గం చేరుకొని రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా రైతు వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియ జేసే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే సాగు త్రాగు నీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారిస్తానని చెప్పి మాట తప్పి మడమ తిప్పాడని విమర్శించారు.కర్ణాటకలో అక్రమంగా అప్పర్ భద్ర, నవలి ప్రాజెక్టుల నిర్మాణాలను చెప్పట్టినా సీఎం జగన్. కేంద్ర ప్రభుత్వానికి భయపడి నోరు మెదపకుండా ఉన్నాడని ఎద్దేవా చేశారు.వెంటనే అక్రమ ప్రాజెక్టుల నిర్మాణాలు ఆపాలని, జిల్లాలో అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం, గిట్టుబాటు ధర, రుణమాఫీ ప్రకటించాలని డిమాండ్ చేశారు.హెచ్ ఎల్ సి కాలువకు గండ్లు పడి వంతెనలు కూలిపోయి ఏళ్ల తరబడి మరమ్మతులకు నోచుకోక శిథిలావస్థకు చేరినా ఆయా ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.దీంతో ఆయకట్టుకు సక్రమంగా నీరు అందడం లేదని గొరుచుట్టు మీద రోకలి పోటులా ఆంధ్ర సరిహద్దుల వరకు కర్ణాటక రాష్ట్రం ఆధునీకరణ పనులు చేపట్టి వారి ఆయకట్టుకు నీటిని తరలించుకుంటున్నారని ఏకరువు పెట్టారు.తుంగభద్ర జలాశయం నుండి హెచ్ఎల్ సి కి కేటాయించిన 32 టీఎంసీల నీరు ఏడాది సక్రమంగా రాలేదని విచారం వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లా పరిధలోని రాప్తాడు, ఉరవకొండ ప్రాంతాల్లో ప్రతి ఎకరాకు హంద్రీనీవా నుండి కృష్ణా జలాలు ఇవ్వడానికి పిల్ల కాలువల నిర్మాణం చేపడుతామని హామీ ఇచ్చిన సీఎం జగన్ ఇప్పటి వరకు నెరవేర్చలేక పోయాడని ఘాటుగా వ్యాఖ్యానించారు. దిగువ ప్రాంతమైన అనంతపురం జిల్లాకు నీరు రాకుండా చేసేందుకు కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పూరిత చర్యలు చేపట్టిందని అందులో భాగంగనే బచావత్ ట్రిబ్యునల్ లో మాత్రం నీటి కేటాయింపులు లేనప్పటికీ అప్పర్ భద్ర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.అపర్ భద్ర ప్రాజెక్టుకు కేంద్ర జలసంఘం ద్వారా అడ్డదారిలో అనుమతులు పొంది ప్రాజెక్టు నిర్మా ణానికి కేంద్ర బడ్జెట్లో 5,300కోట్ల నిధులను బిజేపీ ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు.అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మాణం జరిగితే బళ్లారి,అనంతపురం, కర్నూలు, కడప జిల్లాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయి ఆయా ప్రాంతాల్లోని ఆయకట్టు ఎడారిగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది చాలదన్న ట్లుగా తుంగభద్ర జలాశయం వరదలు వచ్చినప్పుడు ఆ నీటిని దిగువ ప్రాంతమైన కృష్ణానదిలోకి పోనివ్వకుండా కర్నాటకలోని కొప్పల్ జిల్లా నవలి వద్ద మరో ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి వరద నీటిని సైతం కర్ణాటక రాష్ట్రం తరలించుకోడానికి కుట్రపూరితమైన ఆలోచన చేస్తోందన్నారు.ఇంత జరుగు తున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తనపై ఉన్న కేసుల భయంతో కేంద్రాన్ని ప్రశ్నించలేక పోతున్నాడని తూర్పారబట్టారు. అనంతపురం జిల్లాలోని రైతులకు సాగునీటి కష్టాలు, ప్రకృతి కల్పించే విపత్తులు జిల్లా రైతాంగాన్ని అష్టకష్టాలపాలు చేస్తున్నాయని గుర్తు చేశారు.ఇటీవల కురిసిన అకాల వర్షాలకు మామిడి, సపోటా, దానిమ్మ, అల్లనేరేడు తదితర పండ్ల తోటలు వరి, మిరప లాంటి పంటలన్నీ నీటిపాలు కావడమే ఇందుకు నిదర్శనమని ఏకరువు పెట్టారు. పంటల పెట్టుబడుల కోసం చేసిన అప్పులు చెల్లించలేని దయనీయ స్థితిలో అనంతపురం జిల్లా రైతులు ఉన్నారని వాటిని మాఫీ చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సుముఖత చూపాల్సిన అవసరం ఉందన్నారు.మరోవైపు కల్తీ విత్తనాలు,ఎరువులతో జిల్లా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అనంతపురం జిల్లా రైతులు ,ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

అక్రమ ప్రాజెక్టుల నిర్మాణాలను ఆపాలి...?

విశాలాంధ్ర - ఆత్మకూరు : రైతు సమస్యల కోసం శనివారం కళ్యాణదుర్గంకు వస్తున్నటువంటి సీఎం జగన్మోహన్ రెడ్డిని అడగడానికి వెళుతుంటే అక్రమంగా అరెస్టు చేసిలి ఆత్మకూరు పోలీస్‌స్టేషన్ తరలించడం జరిగింది. తుంగభద్ర ఎగువ కాలువ (హెచ్ఎల్‌సి) నులి లిఆధునికీరణ (మెడరైజేషన్) చేయాలిహంద్రీ నీవా కాలువ వెడల్పు మరోక సమాంతర కాలువ నిర్మాణం చేపట్టాలిఅప్పర్ భద్ర నవలి అక్రమ ప్రాజెక్టుల నిర్మాణాలను ఆపాలి. పంట నష్టపరిహారం గిట్టుబాటుధరలో, పంట రుణాల మాఫీలి లిప్రకటించాలినీ చలో చలో కళ్యాణ్ దుర్గం ప్రోగ్రాంలో అక్రమంగా అరెస్టు చేసీ ఆత్మకూరు పోలీస్ స్టేషన్ తరలించిన అనంతరం సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్ జిల్లా కార్యవర్గ జాఫర్ మాట్లాడుతూ తుంగభద్ర ఎగువ కాలువ (హెచ్.ఎల్.సి.)ను ఆధునికీరణ (మెడరైజేషన్) చేయాలిహంద్రీ నీవా కాలువ వెడల్పు లిమరోక సమాంతర కాలువ నిర్మాణం చేపట్టాలిఅప్పర్ భద్ర నవలి అక్రమ ప్రాజెక్టుల నిర్మాణాలను ఆపాలన్నారు. పంట నష్టపరిహారం గిట్టుబాటుధరలో, పంట రుణాల మాఫీ ప్రకటించాలన్నారు. హెచ్.ఎల్.సికాలువకు గండ్లు పడి, వంతెనలు కూలిపోయి మరమ్మతులకు నోచుకొక శిథిలావస్థకు చేరి నందు వలన ఆయకట్టుకు సక్రమంగా నీరు రావడంలిలేదన్నారు. ఎగువ కాలువ ఆంధ్ర సరిహద్దులు వరకు కర్ణాటక రాష్ట్రఆధునీకరణ పనుల చేసి చక్కగా ఆయకట్టుకులి నీరందిస్తున్నారు. తుంగభద్ర జలాశయం నుండి హెచ్.ఎల్.సికి కేటాయింపు 32 టి.యం.సి.లు ఇంతవరకు ఏ సంవత్సరం కూడా రావడం లేదుకారణం ఈ కాలువ మెదరేజైషన్ చేయకపోవడమే. ముఖ్యమంత్రి జగన్మోహ్యాన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత అనంతపురంలో బహిరంగ సభ పెట్టి హంద్రీ-నీవా ప్రస్తుత కాలువను వెడల్పు చేసి 5000క్యూసెక్కులకు పెంచుతానని, హంద్రీ నీవాకు మరో సమాంతరలి, కాలువ నిర్మాణం చేపట్టి 5000క్యూసెక్కులకు పెంచి 10వేల క్యూసెక్కుల హంద్రీ-నీవా నుండి జీడిపల్లి వరకు వచ్చేటట్లు చేస్తానని హామి ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా రాప్తాడు. ఉరవకొండ తాలుకాలో ప్రతి ఎకరాకు హంద్రీ నీవా నుండి కృష్ణాజలాలు ఇవ్వటానికి పిల్లకాలువల నిర్మాణం చేపడతామని బహిరంగ సభలో ఇచ్చిన హామి ఇంత వరకు నెరవేరలేదు అని పేర్కొన్నారు. అనంతపురం జిల్లా దేశంలోకెల్లా అతి తక్కువ వర్షపాతం కలిగిన జిల్లాఈ జిల్లాలకు ప్రజలకులి లిసాగునీరు, తాగు నీరు ఇవ్వాలని, జిల్లా ప్రజలు, రాజకీయ పార్టీలు దశాబ్దాల నుండి ఆందోళన చేసిన ఫలితంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి తుంగభద్ర జలాశయంలి లినుండి ఎగువ కాలువ శ్రీశైలం డ్యామ్ నుండి బ్యాక్ వాటర్ ఆధారంగా హంద్రీనీవా కాలువా ద్వారా సాగు నీరు, తాగునీరు అందించడానికి ఈ రెండు కాలువలు నిర్మాణంలి లిచేయడం జరిగింది అని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ కాలవ నుండి దిగువ ప్రాంతమైన అనంతపురం జిల్లాకు నీరు రాకుండా చేయదానికి కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం బచావత్ ట్రిబునల్ లో ఏ మాత్రం నీటి కేటాయింపులు లేనప్పటికి అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకొన్నారు ఇప్పటికే తుంగభద్ర పైన భద్ర ప్రాజెక్టు ద్వారా కర్నాటక లోని 3 జిల్లాలకు సాగునీరు త్రాగునీరులి లితీసుకుంటున్నారు. భద్ర జలాశయంనుండి వరద వచ్చినప్పుడే తుంగభద్ర జలాశయంలోకి నీళ్లు వస్తున్నాయి అన్నారు. ఈ క్రమంలో భద్ర ఎగువ ప్రాంతంలో అప్పర్ భద్ర మరోక్షప్రాజెక్టుకు కేంద్ర జలసంఘం ద్వారా దొడ్డి మార్గంలో అనుమతులు పొంది కేంద్రంలో వున్న బిజెపి, గతంలో రాష్ట్రంలో అధికారంలో వున్న బిజెపి కర్ణాటక ఎన్నికల్లోలి లిగెలపడానికి కేంద్ర బడ్జెట్‌లో 5300 కోట్లు నిధున్ని మంజూరు చేసుకోగలిగారు అని పేర్కొన్నారు. ఈ అక్రమ ప్రాజెక్టుపైన సుప్రీం కోర్టులో కేసు పెండింగ్ లో వుండగా ఎట్టి పరిస్థితులలో ఈ ప్రాజెక్టు అనుమతి ఇవ్వకూడదు నిధులు ఇవ్వకూడదు అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మాణం జరిగితే బళ్లారి జిల్లా, అనంతపురం, కర్నూలు, కడప జిల్లాలు తీవ్రంగా నష్టపోటు ఈ ప్రాంతల్లో ఆయకట్టు ఎడారిగా మారుతుందని దయబెట్టారు. ఇదిచాలదన్నట్లు తుంగభద్ర జలాశయం వరదలు వచ్చినప్పుడు పూర్తిస్థాయిలో నిండి నదికి పోయే వరదకు నీరు కృష్ణనదిలో కలిసి శ్రీశైలం డ్యాం లోకి పోతున్నదిఈ నీటిని దిగువ ప్రాంతమైన కృష్ణానదిలోకి పోకుండా కొప్పల్ జిల్లా నవలి వద్ద మరో ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి ఈ వరం నీటిని కూడా కర్ణాటక రాష్ట్రం అడ్డుకట్ట వేయడానికి కుట్ర పూరితమైన ఆలోచన చేస్తున్నది అన్నారు. దీనిక కూడా అనుమతులు లేదన్నారు. దుర్భిక్ష ప్రాంతాలైన బళ్లారి, అనంతపురం, కర్నూలు కడప ప్రజలు ఈ అక్రమ ప్రాజెక్టు నిర్మాణం ఆపాలని పెద్ద యెత్తున ప్రజల్ని సమీకరించి ఆందోళన చేయాల్సి సమయం ఆసన్నమైనది అన్నారు. అనంతపురం జిల్లా లోని రైతులకు సాగు నీటి కష్టాలుప్రకృతి కల్పించే విపత్తులు, ప్రభుత్వం రైతులపైచూపే సవతి తల్లి ప్రేమ ఇవన్నీ ఏకమై రైతులను అష్టాకష్టాలపాలు చేస్తున్నాయి అని పేర్కొన్నారు. ఇటీవల కురుసిన అకాల వర్షాల వల్ల పడ్లతోటలు, వరి, మామిడి, సపోట, మిరపలాంటి పంటల్ని నీటిపాలయ్యాయి. ఆకాల వర్షాలకు నష్టపోయిన రైతుల్ని ప్రభుత్వ ఆదుకోనందున వలన రైతులు వలసలు ఆత్మహత్యలు తప్ప వేరే మార్గం లేకుండా పోతుంది బ్యాంకుల్లో పెట్టుబడుల కోసం తీసుకున్న అప్పులు కట్టలేని దయానియా స్థితిలో అనంత రైతులు ఉంటే వాటిని మాఫీ చేసేందుకు కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రావడం లేదు పండిన పంటకు గిట్టుబాటు ధర లేక వీటికి సరైన మార్కెట్ లేక దళారులకు వ్యవసాయ ఉత్పత్తులను ఇచ్చి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారుఅని పేర్కొన్నారు. మరోపక్క కల్తీ విత్తనాలు ఎరువులు వీటి వల్ల కూడా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అనీ వాపోయారు ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున, సిపిఐ రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి పి రామకృష్ణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి, గిరిజన సమైక్య రాష్ట్ర అధ్యక్షులు వై ఎల్ రామాంజనేయులు, కళ్యాణదుర్గం కార్యదర్శి గోపాల్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు చిరంజీవి, ఉరవకొండ నియోజకవర్గం కార్యదర్శి మల్లికార్జున, సిపిఐ నియోజవర్గం సహాయ కార్యదర్శి శ్రీకాంత్, కళ్యాణ దుర్గం నియోజకవర్గం రైతు సంఘం కార్యదర్శి నరసింహులు సీపీఐ ఆత్మకూరు మండల కార్యదర్శి సనప నీళ్ల పాల రామకృష్ణ సీపీఐ సహయ కార్యదర్శి బండారు శివ, ఏఐవైఎఫ్ సంజయ, కళ్యాణదుర్గం రూరల్, మండలలి లికార్యదర్శి ఆంజనేయులు, కళ్యాణదుర్గం నగర కార్యదర్శి ఓంకార, బ్రహ్మసముద్రం మండల కార్యదర్శి నాగ రాజు కళ్యాణదుర్గం సహాయ కార్యదర్శి బుడిన్, కుందుర్పి మండల సహాకార దర్శి ఈరన్న ఏఐటీయూసీ కళ్యాణ దుర్గం నియోజకవర్గం కార్యదర్శి సల్లా, జిల్లా కౌన్సిల్ అశ్వత్‌నారాయణ,నాగభూషణం పాల్గొన్నారు.

వినతిపత్రం ఇవ్వకుండా అడ్డుకున్న పోలీసులు

విశాలాంధ్ర - జెఎన్‌టియుఏ : సీఎం కళ్యాణ్ దుర్గం పర్యటన నేపథ్యంలో రైతుల పక్షాన 2022 పంటల బీమా పరిహారం అన్ని పంటలకు వర్తింపచేయాలని వినతి పత్రం ఇచ్చేందుకు వెళుతున్న తరుణంలో శనివారం సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పి నారా యణ స్వామి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుళాయి స్వామి, సహాయ కార్యదర్శి వంశీ,ఆనంద్, విశ్వను పోలీసులు అరెస్ట్ చేశారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాట్లాడుతూ.. వేరుశనగ, దానిమ్మ, మిరప, కంది, మొక్కజొన్న, ఆమిదం పంట వేసి నష్టపోయిన రైతులకు 25వేల రూపాయలు పంట నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.జాబ్ క్యాలెండర్,అపరభద్రప్రాజెక్ట్ అక్రమకట్టడాలు,హెచ్ఎల్‌సినీరు సమస్యలను పరిష్కరించాలని కోరారు.

సీఎం వస్తున్నారని భయపడి నిర్బంధించారు

విశాలాంధ్ర - రాప్తాడు : ముఖ్యమంత్రి జగన్ వస్తున్నారంటే ప్రజల్లో ఆనందం రేకెత్తాలి గానీ పాలకులు, అధికారులు భయపడిపోతూ నిర్బంధించడం సిగ్గు చేటని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి మండిపడ్డారు.శనివారం కళ్యాణదుర్గం పర్యటనకు సీఎం జగన్ వస్తున్న సందర్భంగా అడ్డుపడుతారని బావించి తెల్లవారజామున రాప్తాడు సమీపంలోని మైనార్టీ కాలనీ తన నివాసంలో సాకే హరి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ప్రజా పాలన లోపాభూయిష్టంగా తయారైనందుకు ప్రశ్నిస్తున్నారని ప్రజా,కుల సంఘాల నాయకులను లొంగదీసుకోవాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగేళ్ళ కాలంలో ఉద్యమాలను అణచి వేసే దోరణిలో ప్రభుత్వం పోలీసులు కుమ్మక్కైయ్యారని వాపోయారు. ఒక్క అవకాశం ఇవ్వాలన్నందుకు ప్రజలు నమ్మి మెజార్టీ స్థానాలు గెలిపించి పట్టం కట్టారు.నమ్మకాన్ని వమ్ము చేస్తూ వంచించి పాలించడం తగదన్నారు. ఎస్సీ,ఎస్టీల సంక్షేమ పథకాలు రద్దు చేయడం తీవ్రమైన అన్యాయమని తిరిగి పథకాలు ప్రవేశ పెట్టకపోతే రాజకీయ సమాధి తప్పదన్నారు. అరెస్టు అయిన వారిలో జే,ఏ,సీ నాయకులు రేకులకుంట రామాంజనేయులు, రామకృష్ణ, ప్రతాప్ ఉన్నారు.

బస్సు ఢీకొని ఒకరి మృతి

విశాలాంధ్ర - కళ్యాణదుర్గం : అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో శనివారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సభకు వచ్చిన వైసీపీ కార్యకర్తలకు ప్రమాదం జరిగింది.ముఖ్యమంత్రి సభను ముగించుకొని ఇంటికి వెళ్తుండగా కళ్యాణదుర్గం గూబనపల్లి గ్రామాల మధ్య ఓ ప్రైవేట్ బస్సు ఢీకొని ఒకరు మృతి చెందారు. ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. కనేకల్ మండలం ఎర్రగుంటకు చెందిన సన్నప్ప, మారెప్ప, షేక్షావలి లు ద్విచక్ర వాహనంలో సీఎం సభకు వచ్చారు. సమావేశం ముగించుకుని తిరిగి వెళుతుండగా ఎదురుగా వస్తున్న ప్రవేట్ బస్సు ఢీకొట్టింది. ఈ సంఘటనలో సన్నప్ప అక్కడికక్కడే మృతిచెందగా మారెప్ప, షేక్షావలికి తీవ్ర గాయాలయ్యాయి.తీవ్ర గాయాలైన ఇద్దరిని కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు. కళ్యాణ దుర్గం పోలీసులు కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నారు.

డిగ్రీ విద్యార్థి ఆత్మహత్య

విశాలాంధ్ర - ఉరవకొండ : ఉరవకొండ పట్టణంలో శనివారం తలారి సుమంత్ (20) అనే డిగ్రీ విద్యార్థి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇంట్లో ఎవరు లేని సమయంలో ఈ సంఘటనకు పాల్పడ్డాడు మిత్రులు సుమంత్‌కు ఫోన్ చేయగా లిఫ్ట్ చేయకపోవడంతో ఇంటి తలుపులు తెరిచి చూడగా చీరకు ఉరివేసుకుని కనిపించాడు. వెంటనే మృతదేహాన్ని కిందకు దింపి పోలీసులకు సమాచారం అందించారు. వారు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. సుమంత్ ఉరవకొండ పట్టణంలోని మహాత్మా డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం బీకాం చదువుతూతహసిల్దార్‌కార్యాలయంలోతలారిగాకూడా పనిచేస్తున్నాడు.

సీమ భవిష్యత్తుకు....జగన్ మరణశాసనం

విశాలాంధ్ర - రాయదుర్గం రూరల్ : ఒక్క సాగునీటి ప్రాజెక్టు కట్టలేదు, ఒక పరిశ్రమచేపట్టలేదు. శాశ్వత అభివృద్ధి పనులు ఒక్కటి లేవు, రాష్ట్రవ్యాప్తంగా దౌర్జన్యాలు, దోపిడీలు, నిలదీస్తే అక్రమ కేసులు, ప్రజల ముందుకు రాకుండా పరదాలమాటను వస్తున్న ముఖ్యమంత్రికి ఉలికెందుకు, భయం ఎందుకు. 32వేల కోట్ల ప్రాజెక్టును ఎందుకు అమలు జరవలేదని సూటి ప్రశ్నమాజీ మంత్రి కాలవ తీవ్ర విమర్శ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి నాలుగేళ్లుగా సాగునీటి ప్రాజెక్టుల పనులను పూర్తిగా నిలిపివేసి రాయలసీమ భవిష్యత్తును నాశనం చేస్తున్నారని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ధ్వజమెత్తారు. సాగునీ విటి ప్రాజెక్టులపై జగన్ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ, రాయదుర్గంలో శనివారం చేపట్టిన ర్యాలీని అడ్డుకోడానికి ఉదయం నుండే పోలీసులు కాలవను గృహ నిర్బంధం చేశారు. అనంతరం పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా వెళ్తున్న ఆయన్ను పోలీసులు అడ్డుకోవడంతో పార్టీ నాయకులు, రైతులతో కలిసి కనేకల్లు రోడ్డుపై బైఠాయించారు. ఆయన విలేఖర్లతో మాట్లాడారు. ప్రజల తరపున తెలుగుదేశం పార్టీ చేస్తున్న పోరాటాన్ని పోలీసులు అడ్డుకోవడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయలసీమ దుర్భిక్ష నివారణ పేరుతో ప్రకటించిన రూ.32 వేల కోట్ల పథకాన్ని ఎందుకు అమలు చేయడం లేదని ఆయన సీఎం.ను ప్రశ్నించారు. జీడిపల్లి- బిటిపి కాలవ తవ్వకం పనులను అప్పట్లోనే మొదలు పెట్టామన్నారు. 2021 జులై 8న రైతు దినోత్సవం పేరిట రాయదుర్గంలో సభ పెట్టి, బిటిపి కాలువల భూసేకరణను 60 రోజుల్లో పూర్తి చేస్తానని జగన్ ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. నియోజకవర్గ పార్టీ పరిశీలకులు పర్వీన్ తాజ్, పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, మండల కన్వీనర్లు హనుమంత రెడ్డి, బలరామి రెడ్డి, కేశవ రెడ్డి, సుదర్శన్, కాలవ సన్నన్న, మల్లి, కౌన్సిలర్లు కురుబ ప్రశాంతి, బళ్లారి జ్యోతి, మాజీ మున్సిపల్ వైస్ కడ్డిపూడి మహబూబ్ బాషా, గాజుల వెంకటేశులు,ఎంపీటీసీలు మురుడి గంగాధర్, మొండి మల్లికార్జున, పైతోట అంజి నియోజకవర్గం టిడిపి నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.

తాగునీటి పథకం కార్మికుల జీతాలు విడుదల

విశాలాంధ్ర-పుట్టపర్తి: సత్యసాయి తాగునీటి పథకం కార్మికుల జీతాలు విడుదల చేయడం ఆనంద దాయకంగా ఉందని శ్రీ సత్య సాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ పేర్కొన్నారు. శనివారం ఆయన ఒక ప్రకటన విధులు చేస్తూ బకాయి వేతనాలను ఇవ్వడంతో పాటు పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కార్మికులు మూడు రోజులుగా సమ్మె చేస్తున్నారన్నారు.జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన ఉండడంతో ముందు రోజే కార్మికులకు జీతాలు విడుదల చేశారన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ సత్యసాయి తాగునీటి పథకం కార్మికుల పెండింగ్లో ఉన్న జీతాలు చెల్లించాలని ముఖ్యమంత్రి ఇటీవల లేక రాయడం జరిగింది అన్నారు. ఇప్పటినుంచి కార్మికులకు నెలనెలా జీతాలు చెల్లించాలన్నారు.సత్యసాయి తాగు నీటి పథకం కార్మికులకు సిపిఐ అండగా ఉంటుందని,మీరు జీతాలు చెల్లించడం పట్ల సిపిఐ హర్షం వ్యక్తం చేస్తుందన్నారు.

ఖాళీగా ఉన్నా ఉద్యోగాలు భర్తీ చెయ్యాలి

విశాలాంధ్ర-కదిరి: ఖాళీగా ఉన్నా ఉద్యోగాలను వెంటనే భర్తీ చెయ్యాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లు కుల్లా యప్ప డిమాండ్ చేశారు. శనివారం సిపిఐ పార్టీ కార్యాలయంలో జిల్లా సమితి సమావేశంలో అయన మాట్లాడుతూ 12వ తేదీ జరిగే రాష్ట్ర మంత్రివర్గ క్యాబినెట్ సమావేశంలో నిరుద్యోగ సమస్య మీద చర్చించాలని కోరారు.ఎన్నో ప్రభుత్వాలు మారుతున్నాయనీ నిరుద్యోగ సమస్య తగ్గించే విధంగా ఏ ప్రభుత్వం ఆలోచించే పరిస్థితి కనిపించడం లేదన్నారు. ఎన్నికల సమయాల్లో యువతను ఆకర్షించడానికి అనేక అబద్దాల హామీలతో గద్దెనెక్కి పిచ్చిరా హామీలను గాలికి వదిలేసి యువతను రోడ్డు పాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను గుర్తించి అన్ని ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న 2,30,000 ఉద్యోగాల భర్తీ చేసి నిరుద్యోగ సమస్యను

నిర్మూలించాలన్నారు. తక్షణమే మెగా డిఎస్సి ద్వారా ఖాళీగా ఉన్న 55 వేల ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి వయోపరిమితి 45 ఏళ్లకు పెంచా లన్నారు. ప్రభుత్వ శాఖలలో ఉండే ఇంజినీరింగ్ ఉద్యోగాలు,భర్తీ చేసి పశు సంవర్ధక శాఖలో అనిమల్ హస్బెండరీ అసిస్టెంట్ ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు.లేని పక్షంలో నిరుద్యోగ యువతని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకారం చుడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి.ఎం.నరసింహ,జిల్లాసహాయకార్యదర్శి, అబ్దుల్లా, నాయకులు నరేష్,ఇంతియాజ్,అక్బర్,విష్ణు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన మున్సిపల్ వైస్ చైర్మన్

విశాలాంధ్ర - హిందూపురం : మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి (రైతు దినోత్సవం) సందర్భంగా,

పుట్టపర్తిలో సిఎం జగన్మోహన్ రెడ్డిని, రాష్ట్ర మంత్రివర్యులు డైనమిక్ లీడర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని శనివారం మున్సిపల్ వైస్ చైర్మన్ బలరాం రెడ్డి కలిశారు. బలరాం రెడ్డితో హిం దూపురం రాజకీయాల గురించి ముఖ్యమంత్రి ప్రస్తావించారు. విరుతోపాటు కార్పొరేషన్ డైరెక్టర్ బెస్తా లక్ష్మీనారాయణ, విశ్వతేజ హాస్పిటల్ డాక్టర్ విశ్వనాథ్ రెడ్డి, రవితేజ రెడ్డి కలిశారు.

జాబ్ మేళాకు విశేష స్పందన

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని శ్రీ సాయి డిగ్రీ కళాశాలలో

శనివారం జరిగిన జాబ్ మేళాకు విశేష స్పందన రావడం జరిగిందని కళాశాల కరెస్పాండెంట్ చాంద్బాషా, డైరెక్టర్ సుబ్బారావు, అక్రమ్,కళాశాల ప్రిన్సిపాల్ ఫణి కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ జాబ్ మేళాకు డిగ్రీ పీజీ బీటెక్ చదివిన విద్యార్థులు ఇంటర్వ్యూలకు రావడం జరిగిందన్నారు. ఈ జాబ్ మేళాకు 560 మంది విద్యార్థులు హాజరు కావడం జరిగిందని, ఇందులో 204 మంది విద్యార్థులు జాబుకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. పలు కంపెనీలు ఈ జాబ్ మేళాలో ఇంటర్వ్యూలను నిర్వహించడం జరిగిందన్నారు. ఆయా కంపెనీల నుంచి హెచ్ ఆర్ లు వచ్చి విద్యార్థులకు ఇంటర్వ్యూలను నిర్వహించడం జరిగిందన్నారు.సాయి కృప జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ధనుంజయ్, పద్మావతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున, కళాశాల అధ్యాపక, బోధనేతర బృందం వారు పాల్గొన్నారు.

ఐక్యతగా సమస్యలను ఎదుర్కొంటాం

విశాలాంధ్ర-ధర్మవరం: కొన్ని రోజుల కిందట విజయవాడలో ధర్మవరం వ్యాపారస్తులపై జరిగిన దాడి అమానుషమని, వీటిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఐక్యంగా ఉండి సమస్యలను ఎదుర్కొంటామని సిల్క్ హౌస్ యజమానులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం శనినారాయణ స్వామి దేవాలయంలో పట్టణ సిల్క్ హౌస్ యజమానులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పలు సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించడం జరిగింది. విజయవాడ ఘటనపై పలువురు సిల్క్ యజమానులు తీవ్రంగా ఖండించారు. అనంతరం సిల్క్ హౌస్ యజమానులు మాట్లాడుతూ ధర్మారం వ్యాపారస్తులపై విజయవాడ ఆలయ సిల్క్ హౌస్ అధినేత అవినాష్ చేసిన దాడికి నిరసనగా ఈనెల పదవ తేదీ నుంచి 17వ తేదీ వరకు వారం రోజులు పాటు వస్త్ర దుకాణాలను బంద్ చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు.. అంతేకాకుండా వ్యాపారస్తులు అందరూ కూడా కలిసికట్టుగా విజయవాడకు వెళ్లి అవినాష్ షాపు వద్ద ధర్నా నిర్వహించడం, స్థానిక డిఎస్పికి వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చీరలు కొనుగోలు చేసే విజయవాడ వ్యాపారస్తులుతో మున్ముందు మా సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిల్క్ హౌస్ యజమానులు, పట్టు వ్యాపార సంస్థల యజమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చీరల వ్యాపారులపై దాడి అమానుషం

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం పట్టణానికి చెందిన పట్టు చీరలు వ్యాపారస్తులు కోటం ఆనంద్ ,గిర్రాజ శశిలపై ఇటీవల విజయవాడలో జరిగిన దాడిని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఎం) తీవ్రంగా ఖండిస్తున్నామని ఇది దుశ్చర్యాఅని సిపిఎం నాయకులు పోలా రామాంజనేయులు, పెద్దన్న, ఎస్.హెచ్.భాష, హరి, సిఐటియు ఆదినారాయణలు పేర్కొన్నారు. అదే రకంగా విజయవాడలో జరిగిన సంఘటనకు కారణమైన నిందితులను చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇలాంటి దాడులు పునరావతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలిపారు.

కార్యకర్తలకు అండగా నిలుస్తాం

విశాలాంధ్ర-ఎన్ పీ కుంట : వైసిపి కార్యకర్తల కు పార్టీ అధిష్టానం

ఎప్పుడు అండగా నిలుస్తుందని వైసిపి నాయకులు యువ పారిశ్రామికవేత్త బాలకృష్ణ నాయుడు, వైస్ ఎంపీపీ కేశవరెడ్డి లు పేర్కొన్నారు. శనివారం బత్తిని గారి పల్లెలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన అంజన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి పిల్లల చదువుకు అండగా ఉంటామని ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి భరోసా ఇచ్చారని,ఆ విధంగానే మొదటి విడత కింద 50 వేలు నగదును రెడ్డి కుటుంబ సభ్యులకు తక్షణసాయంగా అందించారు. పి.కొత్తపల్లి పంచాయతీ బత్తినగారి పల్లికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అంజన్ రెడ్డి క్యాన్సర్ జబ్బుతో మరణించిన సమయంలో వారి ఇద్దరు పిల్లలకు శాసనసభ్యులు డాక్టర్ పి వి సిద్ధా రెడ్డి ప్రతి ఏటా లక్ష రూపాయల ప్రకారం ఐదు సంవత్సరాల పాటు అందజేసి వారి విద్యాభివృద్ధికి తోడ్పడుతానని ఆనాడు ఇచ్చిన మాటకు కట్టుబడి నేడు మొదటి విడతగా రూ. 50 వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా అందజేశారు. వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, ఉప సర్పంచ్ సోమశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ సోమిరెడ్డి, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

వైసీపీలో వర్గ పోరు

విశాలాంధ్ర-సోమందేపల్లి: సోమందేపల్లి మండలంలో చాలా రోజులుగా కొనసాగుతున్న వైసిపి వర్గ పోరు శనివారం రైతు దినోత్సవం వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా బయటపడ్డది. రెండు వర్గాలుగా ఉన్న వైసీపీ శ్రేణులు డాక్టర్ వైయస్సార్ జయంతి రైతు దినోత్సవాన్ని వేరువేరుగా జరుపుకున్నారు. మండల కన్వీనర్ నారాయణరెడ్డి, ఎంపీపీ గంగమ్మ వెంకటరత్నం, జడ్పిటిసి డిసి అశోక్, ఆధ్వర్యంలోని వర్గం స్థానిక అంబేద్కర్ సర్కిల్లో ఏర్పాటు చేసిన వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిత్రపటం దగ్గర ఏర్పాటుచేసిన ప్రత్యేక స్తంభానికి వైసీపీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం అక్కడినుంచి వైయస్సార్ సర్కిల్లో ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహం వరకు పాదయాత్ర నిర్వహించే వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైస్ ఎంపీపీ వెంకట నారాయణరెడ్డి, మేజర్ పంచాయతీ సర్పంచ్ గంగాదేవి నరసింహమూర్తి, నాగభూషణ్ రెడ్డి, నాగినేని చెరువు సర్పంచ్ అంజి నాయక్, ఎల్లారెడ్డి, అశ్వర్థమ్మా ఆధ్వర్యంలోని మరో వర్గం స్థానిక పెద్దమ్మ గుడి సర్కిల్ నుండి స్థానిక వైయస్సార్ సర్కిల్లో ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వరకు పాదయాత్ర నిర్వహించి వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జన్మదిన కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

గొర్రెల మందుల పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని 40 వార్డు గుట్ట కింద పల్లి లో అదేవిధంగా రూరల్ మండలం ఏలుకుంట్ల బుడ్డారెడ్డిపల్లి గ్రామాలలో ధర్మవరం నియోజకవర్గ సామాజికవేత్త గడ్డం రాజగోపాల్ శనివారం గొర్రెల మందుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. 70 కిట్స్ ను గొర్రెల యజమానులకు అందజేశారు. గ్రామ పట్టణ ప్రజలు ఈ పంపిణీ కార్యక్రమం పట్ల సంతోషమును వ్యక్తం చేశారు.అనంతరం ప్రజలతో కాసేపు ముచ్చటించి వాళ్ళ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పట్టణంలోని కదిరి గేటు వద్ద గల నేతన్న విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రాజగోపాల్ మాట్లాడుతూ ధర్మారం వ్యాపారస్తులపై విజయవాడ అవినాష్ గుప్తా చేసిన దాడిని వారు తీవ్రంగా ఖండించారు. దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రపంచంలో ధర్మవరం పట్టుచీరలకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉందన్నారు. నేతన్నలు ముడి సరుకుల ధరలు పెరిగి

పెట్టుబడులు అధిక మొత్తంలో పెట్టి అప్పుల పాలై కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రభుత్వానికి తెలియజేసి వారిని ఆదుకోవలసిన బాధ్యత ఎంతైనా ఉందని వారు తెలిపారు. ధర్మవరం వ్యాపారస్తులను భయభ్రాంతులకు గురి చేసేందుకు ఇలాంటి దాడులు చేయడం సరైన పద్ధతి కాదని తెలిపారు. వ్యాపారస్తులందరూ కలిసికట్టుగా ఐక్యంగా ఉండి భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా జాగ్రత్తలు వహించాలని తెలిపారు. వీరి వెంట అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.

నేతన్న నేస్తం అందరికీ ఇవ్వాలి

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలోని ఇందిరమ్మ కాలనీనందు ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘసమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం సత్యసాయి జిల్లా కో కన్వీనర్ వెంకటేశప్ప, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ, ప్రభుత్వం అందించే నేతన్న నేస్తం ప్రతి ఒక్క చేనేత కార్మికుడికి అందించాలని, చేనేత కార్మికులకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని, ఈ మధ్యకాలంలో సత్యసాయి జిల్లాలో రైతుల తర్వాత చేనేత పరిశ్రమ పెద్దదని, చేనేత కార్మికులు అప్పులు పాలై ఆత్మహత్యలు పెరిగిపోయాయని, చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రెండు రోజుల కింద విజయవాడలో ధర్మవరం సిల్క్ హౌస్ యజమానుల పై దాడి చేసిన అధికార పార్టీకి చెందిన

వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోనూతన కమిటీని ఎన్నికున్నారు. గౌరవాధ్యక్షులుగా శివప్ప, అధ్యక్షుడుగా ముత్యాలప్ప, కార్యదర్శిగా రవి, కోశాధికారిగా ఈ. నరసింహులు, ఉపాధ్యక్షులుగా ప్రభాకర్, శ్రీరాములు, జింక చెన్నకేశవులు, నారాయణప్ప, సహాయ కార్యదర్శిలుగా లక్ష్మీదేవి, శ్రీనివాసులు, చంద్ర, కమిటీ సభ్యులుగా ధనలక్ష్మి, గోపాల్, ఆదిశేషు, సాంబలను ఎన్నుకున్నారు.

ముఖ్యమంత్రికి ఘన స్వాగతం

విశాలాంధ్ర-పుట్టపర్తి : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి సత్య సాయి విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. శనివారం అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా విజయవాడ గన్నవరం నుంచి బయలుదేరి ఉదయం 10 గంటలకు పుట్టపర్తి సత్యసాయి విమానాశ్రయానికి

చేరుకున్నారు. ఇక్కడి నుంచి ప్రత్యేక హెలికాప్టర్లో బయలుదేరి అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో డాక్టర్ వైయస్సార్ ఉచిత పంటల బీమా పరిహారం విడుదలకార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లారు.పుట్టపర్తి విమానాశ్రయం నందు స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర విద్యుత్ శాఖ మరియు అటవీ శాఖ భూగర్భ గనులు, శాఖామాత్యులు,అనంతపురం జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులుశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎమ్మెల్సీ మంగమ్మ, ఎమ్మెల్యేలు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, మాలగుండ్ల శంకర నారాయణ, కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, తిప్పేస్వామి, సిద్ధారెడ్డి, జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ రెడ్డి, జాయింట్ కలెక్టర్ టిఎస్.చేతన్, శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ ఆర్జే. రత్నాకర్, తదితరులు పుష్పగుచ్చాలు అందించి ఘనస్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో భాగ్యరేఖ, మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి, అగ్రి బోర్డ్ చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ రెడ్డి, తాహసిల్దార్ నవీన్ కుమార్, ట్రస్ట్ బోర్డు ప్రతినిధులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సిల్క్ వస్త్ర అధినేతను అరెస్టు చేయాలి

విశాలాంధ్ర-ధర్మవరం: విజయవాడ ఆలయ సిల్క్స్ వస్త్ర అధినేత అవినాష్ గుప్తా ధర్మవరం వ్యాపారస్తులపై చేసిన దాడి సరికాదని, వెంటనే అవినాష్ గుప్తాను అరెస్ట్ చేయాలని జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీలూరి రుషింగప్ప డిమాండ్ చేశారు.శివానగర్ సంఘ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో రుషింగప్పతో పాటు జిల్లా వర్కింగ్ అధ్యక్షులు చట్ట రవి వర్ధన్ కూడా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ధర్మవరం చేనేత వ్యాపారస్తులైన కోటం ఆనంద్, శశిను గుడ్డలు విప్పి, దాడి చేసి అవమానపరిచిన అవినాష్ గుప్త పై పోలీసులు కేసు ఎందుకు నమోదు చేయలేదని? వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా అవినాష్ గుప్తా పై కేసు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలని తెలిపారు.ధర్మవరం పట్టుచీర వ్యాపారస్తులు చీరలు ఇచ్చి, డబ్బు అడిగితే దాడులు చేస్తారా? ఇదేమి దౌర్జన్యం అని ప్రశ్నించారు. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా బుద్ధి చెప్పాలని బాధితులకు రావలసిన బకాయిలు వెంటనే ఇస్తూ, క్షమాపణ తెలపాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల చేనేత నాయకులు, కుల సంఘాలు ఏకమై తగు బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

ఘనంగా గ్రామదేవతకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు: మండలంలోని ఇనగలూరు

పంచాయతీ రామిరెడ్డిపల్లి గ్రామదేవత గంగమ్మ తల్లి ఆలయంలో వేద పండితులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వేద పండితులు, పురోహి తులు రామ్మూర్తి స్వామి, హరీష్ శర్మ అమ్మవారి ఆలయం ముఖద్వారం వద్ద నవగ్రహ హెూమం, అష్టదిక్పాల హెూమం తదితర హెూమాలు, అభిషేకాలతో వేద మంత్రోచ్ఛారణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ దేవత శ్రీ గంగమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట చేపట్టి 45 రోజుల పూర్తితో ఆలయంలో పూజలు చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు భక్తులు పూజల్లో పాల్గొన్నారు.ఈనెల 16న అమ్మవారికి దిష్టి ొట్టు, బోనణాలఉత్సవ ఏర్పాట్లుకుసదుపాయాలు కల్పిస్తున్నట్లుమాజీ సర్పంచి పెద్దసాని రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.

ఘనంగా వైఎస్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కీర్తిశేషులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలోనూ, పాండురంగ స్వామి గుడి దగ్గర గల వైయస్సార్ విగ్రహం వద్ద ఘనంగా జయంతి వేడుకలను వార్డు కౌన్సిలర్లు, మాజీ

వైస్ చైర్మన్లు, కోఆప్షన్ మెంబర్లు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద గల వైఎస్ఆర్ విగ్రహానికి, పాండురంగ స్వామి గుడి వద్ద గల వైయస్సార్ విగ్రహానికి, కొత్తపేటలోని వైయస్సార్ విగ్రహం, పుట్టపర్తి రోడ్డు వద్దగల వైయస్సార్ విగ్రహం మున్సిపల్ చైర్మన్ తో పాటు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్లు చంద్రమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్ ,భాగ్యలక్ష్మి, 40 వార్డుల కౌన్సిలర్లు పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ కాచర్ల లక్ష్మి, మాజీ వైస్ చైర్మన్ చందమూరి నారాయణరెడ్డి తదితరులు మాట్లాడుతూ సకల జన బాంధవుడు, అపర భగీరథుడు రాజశేఖర్ రెడ్డి అని, వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసే నాటికి రాష్ట్రంలో పరిస్థితులు అధ్వానంగా ఉన్నాయని, వాటిని గుర్తించి వారి హయాంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. అన్ని వర్గాల వారికి, రాజకీయ పార్టీలకు అతీతంగా ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను అందించిన మహనీయుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్లు భాగ్యలక్ష్మి, మాసపల్లి సాయికుమార్ పెనుజూరు నాగరాజు, కౌన్సిలర్లు గజ్జల శివ, వెంకటరాముడు, బ్రహ్మయ్య ఆచారి, నీలూరు వెంకటరాముడు, మేడాపురం వెంకటేష్, కెతా లోకేష్, దాసు నాయక్, నాయకులు సుభాన్ భాష, చాంద్ భాషా, తదితర కౌన్సిలర్లు ఇన్చార్జ్ నాయకులు అధిక సంఖ్యలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిలమత్తూరు : మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖ రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం బస్టాండ్ ఆవరణలో ఉన్న వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల ఎంపీపీ పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. వచ్చిన కార్యకర్తలందరికీ అన్నదానం చేపట్టారు. నాయకులు సర్పంచ్ తిరుమలేష్, యువ నాయకుడు సురేష్ కుమార్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, దివాకర్, సదాశివరెడ్డి, మద్దిపే లక్ష్మీనారాయణ, అర్జున్ రెడ్డి, షాకీర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

కదిరి: పట్టణంలో మున్సిపల్ కార్యాలయం ఆవరణలో దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే సిద్దారెడ్డి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, , ఎంపీపీలు, జడ్పీటీసీలు,ఎంపీటీసీలు, వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలిలో బస్సు షెల్టర్ నందు దివంగనేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైకాపా మండల ఇన్చార్జి ఇందుకూరు నారాయణరెడ్డి మాట్లాడుతూ మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని వారి బాటలోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నడుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయాల కన్వీనర్ మల్లగుండ్ల భాస్కర్, సర్పంచ్ చంద్రాయుడు విజయలక్ష్మి, ఉప సర్పంచ్ లోకేశ్వర్ రెడ్డి,వెంకటేశ్వర్ రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ: జల యజ్ఞ ప్రదాత, పేదల పెన్నిధి దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి సుదీర్ఘ పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం ఏకంగా పథకాలే రూపొందించి. పెనుకొండ కేంద్రంలోని మడకశిర రోడ్, వైఎస్సార్ సర్కిల్ నందు ఉన్న దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, అనంతరం కేక్ కట్ చేసిన పెనుకొండ నియోజకవర్గ శాసనసభ్యులు మాలగుండ్ల శంకర నారాయణ. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.

గాండ్లపెంట : వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి సంద్భంగా గాండ్లపెంట బస్టాండ్ వద్ద వైయస్సార్ విగ్రహానికి వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దా బత్తల హరి ప్రసాద్,ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి,కేక్ కటింగ్ చేసి , ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బాహుద్దీన్, లోకేశ్వర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, దశరథ నాయుడు, నరసింహ గౌడ్, ఫారుక్, గోపాల్, బాహుద్దీన్, ఓబులేసు పాల్గొన్నారు.

నల్లమాడ: మండల కేంద్రంలోని వైఎస్సార్ సర్కిల్ నందు శనివారం దివంగత మహానేత డా. వైయస్ రాజశేఖరరెడ్డి74వ జయంతి వేడుకలు వైసీపీ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి పూలమాళలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిగి : మండల కేంద్రంలో వైఎస్ఆర్ సర్కిల్ నందు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలను రైతు దినోత్సవం సందర్భంగా ఘనంగా నిర్వహించారు. నాయ కులు వైఎస్ఆర్ విగ్రహానికి భారీ పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించినారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వైయస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

ఎన్పీకుంట : మండల కేంద్రంలోని వైఎస్ఆర్ కూడలి వద్ద మహానేత విగ్రహానికి మండల వైఎస్సార్సీపీ బీసీ నేత బాలక్రిష్ణ నాయుడు, ఎంపీపీ ఈటెరాము, ఆధ్వర్యం లో శనివారం మండల వైఎస్సార్సీపీ నాయకులు వై ఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కేశవరెడ్డి, ఎంపీటీసీలు కొత్త రంగారెడ్డి, తిమ్మారెడ్డి, జేసిఎస్ కన్వీనర్ ఆదినారాయణ రెడ్డి, వాటర్ షెడ్ చైర్మన్లు బయారెడ్డి, ఓబులరెడ్డి, గ్రామకన్వీనర్ వెంకటేశ్వర్లు, ఉపసర్పంచులు రామకృష్ణ, సామిరెడ్డి, మాజీ ఎంపిపి సోమిరెడ్డి, నాయకులు నారాయణ స్వామి, తిరుమలనాయుడు, వెంకటరామిరెడ్డి, శ్రీరాములు, రంగారెడ్డి, ఆటో కృష్ణ, రెడ్డప్ప, సుబ్బారెడ్డి, రామాంజనేయులు నాయుడు, రామచంద్ర, శేఖర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఓబుళదేవరచెరువు : రాజన్న తీసుకొచ్చిన పథకాలే ప్రజలకు రక్షణ కవచాలని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. దివంగత నేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకను వైసీపీ నాయకులు ఘణంగా నిర్వహించారు. మండల కేంద్రంలో వైయస్సార్ నూతన విగ్రహాన్ని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్ర ంమంలో రాష్ట్ర నాయకులు, న్యాయవాది శెట్టివారి రాజశేఖర్, చౌటకుంటపల్లి భాస్కర్ రెడ్డి, జడ్పిటిసి కుర్లి దామోధర రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాసుల రెడ్డి, ఎంపీపీ తుమ్మల పర్వీన్ భాను, కన్వీనరు రాజునాయుడు, టౌన్ కన్వీనరు కోళ్ల కృష్ణారెడ్డి, స్థానిక సర్పంచు గోవిందు, నాయకులు మైనార్టీ వక్ఫ్ బోర్డు జిల్లా సభ్యులు జవులి బాబా, అగ్రి అడ్వైజ్ కమిటీ చైర్మన్ లక్ష్మిరెడ్డి , మల్లూరి కృష్ణారెడ్డి, మల్లూరి బయపరెడ్డి, మలక ఆశ్వర్థరెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, మధు, చిట్వేల్ బాబా ఫక్రుద్దీన్, భారతీ సిమెంట్ రఫీ, చెన్నారెడ్డి, రమణ, చౌడేపల్లి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి: కష్ట నష్టాలను తెలుసుకొని ప్రజా సంక్షేమమే దిశగా ప్రతి ఒక్క పేదవానికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా విద్య వైద్యం ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో ఏర్పాటుచేసి పేదల పక్షాన నిలబడింది వైయస్ రాజశేఖర్ రెడ్డి అని లేపాక్షి వైఎస్ఆర్సిపి నాయకులు పేర్కొన్నారు. శనివారం ఉదయం ఆయన జయంతి సందర్భంగా లేపాక్షి లోని వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణస్వామి, సర్పంచ్ ఆదినారాయణ, వైస్ ఎంపీపీ లు అంజన్ రెడ్డి, నీలావతి, సర్పంచ్ లు ఆదినారాయణ, మంజునాథ్, శంకరప్ప, ప్రభాకర, తిప్పన్నా, కూతుల శ్రీనివాసులు, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు : నల్ల చెరువు మండలం జోగన్నపేట పంచాయతీ బొమ్మిరెడ్డి పల్లి డాబా దగ్గర దివంగత నేత రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ శ్రీనాథ్ రెడ్డి ,మాట్లాడుతూ దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి , కేక్ కటింగ్ చేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి, సాంబ, మహేశ్వర, ప్రవీణ్ కుమార్ రెడ్డి, సోము, తదితరులు పాల్గొన్నారు.

వైయస్సార్ పంటల బీమా 157.64 కోట్లు విడుదల

విశాలాంధ్ర-పుట్టపర్తి : ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని కలెక్టర్ అరుణ్ బాబు, ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం బీడుపల్లిలో అభయాంజనేయ స్వామి కళ్యాణ మండపంలో వరుసగా నాలుగో ఏడాది 2022 ఖరీఫ్ లో పంట నష్టపోయిన రైతులకు డా. వై.యస్.ఆర్ ఉచిత పంటల భీమా పరిహారాన్ని కంప్యూటరు బటన్ నొక్కి విడుదల చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి అనంతపురం జిల్లా, కల్యాణదుర్గంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు, శాసనసభ్యులు డి శ్రీధర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రమణ రెడ్డి, వ్యవసాయ అధికారి సుబ్బారావు తదితరులు

పాల్గొన్నారు. కార్యక్రమం లో మొదట దివంగత మహానేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాలను ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కరువు ప్రాంతాలలో వర్షాభావం వలన పంట నష్టపోవడం జరుగుతుందని, అలా కాకుండా డా. వై.యస్.ఆర్ ఉచిత పంట భీమా ద్వారా రైతు పంటకు భీమా కల్పించి, పంట నష్టం జరిగినప్పుడు వారికి నష్ట పరిహారం చెల్లించడం జరుగుతున్నదని, ఇది ముఖ్యమంత్రికి వచ్చిన మహెూన్నత ఆలోచన అన్నారు. డా. వై. యస్. ఆర్ ఉచిత పంట భీమా క్రింద జిల్లా లోని1,73,760మంది రైతులకు రూ. 157.64 కోట్లు జమ చేసిన ముఖ్యమంత్రి డి బి టి పద్ధతి ద్వారా రైతుల ఖాతాలకు నేరుగా జమ చేయడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ ఓబుళపతి, ఎంపీపీ రమణారెడ్డి, ఆర్డీవో భాగ్యరేఖ, సెరికల్చర్ జెడి పద్మావతి,ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, ఏపీఎంఎస్ఐపిడి సుదర్శన్,జిల్లా వ్యవసాయస హాయ అధికారి విద్యావతి, టౌన్ కన్వీనర్ రంగారెడ్డి, నెట్ క్యాబ్ డైరెక్టర్ మాధవరెడ్డి,వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు, రైతులు పాల్గొన్నారు.